


ఉదయపు ఎండతాలూకు నులివెచ్చని గాలి తగిలి మెలకువరాగా కళ్ళు విప్పాడు ఇంద్రసేన్.

ఇంద్రసేన్ ఫారెస్టు కాలేజీనుంచి క్రొత్తగా వచ్చాడు.

వస్తూనే రేంజి ట్రైనింగ్‌కి ఆ గ్రామానికి రావలసివచ్చింది.

కరెంటు కూడ లేని ఆ గ్రామాన్ని చూసి పుస్సురంది ప్రాణం. ఇక్కడ వున్నంతకాలం రాత్రిళ్లు పుస్తకపఠనానికి వీలుండదన్న మాట; ఆ రాత్రి చతుష్కిలో దూరి హరికెన్ లాంతరు వెలుతురులో సగం చదివిన నవలని పూర్తిచేయటానికి తంటాలుపడ్డాడు. నవల చదువుతూన్న తృప్తి కలగలేదు. క్రొత్త స్థలములో ఆలస్యంగ నిద్ర పట్టినా, కలతలేని నిద్రపోయాడు.

సూర్యుడు వచ్చి ఆకాశంలో నిల్చున్నా కంటికి కనపడకుండ కొండ అడ్డుగా వుంది. కాంతికిరణాలు కొండపైనుంచి దూసుకు వస్తున్నాయి. చుట్టూ ఆ గ్రామానికి కోటగోడలా వున్న గిరులు. వనాలతో కప్పబడి, ఎయిర్ కూలర్స్‌గా పనిచేస్తున్నాయా అని పించింది.

సశ్యశ్యామలంగా వున్న ఆ ప్రదేశం ఆహ్లాదంగ కనుపించింది.

కనిపిస్తున్న ఆ ప్రకృతి సౌందర్యానికి మనస్సు నిండి కొండలు కోనలున్న ఆ స్థలంలో ఆధునిక సౌకర్యాలు లేవన్న కొరతను మరి పించింది. దివినుండి భువికి బాటవేసిన కాంతి పుంజాన్ని చూస్తూ- గేటుమీద వాలిపోయి తదేకంగ అతనినే చూస్తున్న బాలుడ్ని చూసిన ఇంద్రసేన్—

''ఎవరూ?!! ఎవరబ్బాయివి?'' ఇక్కడ పనివాళ్ళల్లో ఎవరి పిల్ల వాడివి, ఎవరికొరకు వచ్చావన్న భావంతో అడిగాడు.

''మాదిగవాడ్ని'' ఆ అబ్బాయి వెంటనే జవాబు చెప్పాడు.

ఏదో అప్రియమైన వస్తువు రుచి చూచినట్లయింది. క్రితం కంటికి కనుపించిన అందం తన భ్రాంతేమోననుకున్నాడు.

నాగరికతా ప్రపంచానికి ముప్ఫయి మైళ్ళ దూరంలో వున్న ఈ గ్రామ ప్రజలు ఇంకా వెనుకబడే వున్నరన్నమాట

ఆ చిన్నవాడు ముందు తన జాతితో పరిచయం చేసుకున్నాడూ, అంటే ఆ గ్రామాధికారుల నిరంకుశత్వం ఎంత వుందో తెలిసి పోతూనే వుంది. అనుష్టానము లాచరించి - చేరువలోనే వున్న ఆఫీసుకు వెళ్లాడు.

పరిచయాలు- పలుకరింపులు జరిగాక ఆ రేంజిమాప్పులను ముందేసుకొన్నాడు.

* * *

''ఏంరా! కొత్తాఫీసరు వచ్చారా'' అటెండరును అడుగుతున్న ఓ గంభీర కంఠస్వరాన్ని విన్నాడు ఇంద్రసేన్.

అలా అడిగిన అతనికి ప్రాథమిక మర్యాదలు తెలిసినట్లులేదు. తెలిసినా పాటించటం తమ గౌరవానికి భంగకరమనుకొన్నాడో మరి. నేరుగ లోనికి వచ్చి కుర్చీలో కూర్చుంటూ ఇంద్రసేన్‌ని ఒక్క చూపులోనే చదివేశాడు!

పిలువని పేరంటానికి ఇంటికి వస్తే సంతోషమే ఇలా చెప్పక అనుమతిలేకుండ రహదారిలో కలుకున్నటుల గవర్నమెంటు ఆఫీసు లోకి వచ్చిన అతన్ని చూసి భృకుటి ముడిచాడు ఇంద్రసేన్.

''నేను ప్రెసిడెంటును.''

''ఏ దేశానికి?''

''అహోహ....మా వూరికి వచ్చావని చూసి పోదామని,''

'దూశారుగ ఇక వెళ్ళండి' నోటి చివరంటూ వచ్చిన మాటను మార్చి. ''చాలా సంతోషం! ఇంటికి రావలసింది ఆఫీసుకు వచ్చి పనులకు అంతరాయం కలిగించకూడదు'' అని నేర్పించాలనిపించింది.

''చూడండీ! మీకు ఆఫీసులో ఏమైనపనివుందా!''

''అబ్బే...మీ ఆఫీసుతో నాకేమి పనులు లేవు....చూద్దామనే'' అంటూ ఇంద్రసేన్‌ని ఇంటర్వ్యూ చేయసాగాడు.

''మందేవూరు?''

చెప్పాడు.

''ఏం కులం?''

ఇంద్రసేన్‌కి వళ్ళుమండిపోతోంది. కాని వయస్సుకి పెద్దవాడు

కనుక కోపాన్ని నిగ్రహించుకున్నాడు.

"కులం గోత్రాలు అడుగుతున్నారు- సంబంధానికా.... నాకు పెళ్ళయింది. ఇద్దరు పిల్లలు."

"ఒహోహో తమాషా మాట్లాడుతున్నారు."

"తిరిగ్గా మాట్లాడుకోవచ్చు యింటికి రండి సాయంత్రం" అంటూ నమస్కారం చేశాడు.

పోతూ పోతూ ఆఫీసు గుమస్తా వైపు చూశాడు. ముక్కు చీదుకొనే నెపంతో బయటికి వెళ్ళి ప్రెసిడెంటుగారిని కలుసుకున్నాడు గుమాస్తా.

ఇంద్రసేన్ అటెండరును పిలిచి "చూడు ఎవరినంటే వారిని నేరుగ లోనికి పంపకు వచ్చిన పనేమిటో కనుక్కొని నా అనుమతి తీసుకున్నాక లోనికి పంపాలి."

"అయ్యా!" అన్నాడు. ఒక్క క్షణం అటెండరుని చూచాడు. మంత్రిపదవి దొరికినంత సంతోషంగ వున్నతన్ని చూసి- "వచ్చినవారితో అనుకూలంగ అణకువగ మాట్లాడాలి."

ఆ హెచ్చరికతో చిక్కి ఫ్లై చిక్కి పదవిపోయినట్లు వెనక్కి వెళ్ళాడు.

ప్రెసిడెంటును కలుసుకున్న పంతులుతో—

"ఏమోయ్! కుర్రాడు గిక్కివాడే."

"అయ్యా! కొత్తకదండి మొదటి ఉద్యోగం ఇంకా ధక్కా మక్కీలు తినలేదుకదండీ."

"అలా చెప్పు!" మీసం తిప్పుతూ "కులం అంటే దాటేశాడు. ఏ కులమటా."

"అయ్యా," లాల్చి జేబులోనుండి నోటుబుక్కు తీసి- ఇంద్రసేన్ వివరాలన్ని వ్రాసి వున్నది చదివి వినిపించాడు.

ఇంద్రసేన్ తమ కులం కానందుకు విచారించినా.... తన ప్రత్యర్థి కులం కానందుకు తృప్తిచెంది, ఆ సమాచారం అందించిన పంతులు చేతులో ఐదురూపాయ నోటుంచి కర్ర పూపుకుంటూ వెళ్ళిపోయాడు.

ఇంద్రసేన్ పన్నెండు గంటల వరకు కదలకుండ కూర్చోవటం చూసి గుమాస్తా పంతులు ఆశ్చేరుపొంది కళ్ళద్దాలనుంచి చూస్తూ "ఇలాటి ఆఫీసరు వుండటం తమలాటి వారికి ముప్పు...తొందరలో సాగనంపే ప్రయత్నాలు చేయాలి. అతని బలహీనతలు ఏమిటో! ఏ వైపునుంచి దాడిచేయాలి. నకాలకి లొంగకపోయినా కాంతకు లొంగక తప్పదు. అందునా ఈ గ్రామంలో మరో ఎంటర్‌టెన్‌మెంటు లేదు." ఆలోచిస్తూ ఫైల్సు తిరగేస్తూ పరధ్యానంగా వున్న పంతుల్ని చూసి టయమ్ చూసుకున్నాడు ఇంద్రసేన్. లేస్తూ, "ఇంకా చూడవలసినవి చాలా వున్నాయి. మీరు ఎన్ని గంటలకు ఆఫీసుకు వస్తారు?"

కొత్త విషయం విన్నట్లు చూసి.... "రెండు గంటలకి."

"గుడ్" అని వచ్చేస్తుంటే—

"సార్....ఆ మిగిలిన ఫైల్సు బంగళాకి పంపమన్నారా" అని అతి వినయంగ అడిగాడు.

ఆ "అతి వినయం ధూర్త లక్షణముకాదు కదా" అనుకొని-

"నో. ఆఫీసుకే వస్తాను సందేహాలు ఎప్పటికప్పుడు మీ ముందే నివృత్తిచేసుకోవచ్చు.

"చిత్తం."

ఇంద్రసేన్ దుస్తులు మార్చుకుంటూ కిటికిలోనుంచి చూశాడు. పల్లెపడుచులు కుండలుచేత పట్టుకొని నీటికొరకు వస్తున్నారు. వారిని యదాలాపంగా చూశాడు. ఏ ఒక్కరు కుత్రంగ తల దువ్వుకొనిలేరు. చాలీచాలని చీరె మోకాళ్ళక్రిందికి కట్టి ఎగదోపుకున్నారు. వదులైన రవికలో తుండుగుడ్డను భుజంపై వేసుకున్నట్లున్న పైట - అతని చూపులు వారిని అనుసరించాయి. వచ్చిన వనితలు బావిచెంతకు వెళ్ళక దూరంగ నిలుచున్నారు. ఒకరిద్దరు కుండలముందు గొంతు కూర్చున్నారు.

వంటవాడు తల మాత్రం గదిలోకి నెట్టి, "అబ్బా! భోజనం వడ్డించనా!" అన్నాడు.

"అప్పుడే....మరో గంటపోనీ" నవల తీసుకొని పడకమీద మేను వాల్చాడు.

గంట గడిచింది. సరిగ్గా వంటవాడు వచ్చి "అబ్బా!" అన్నాడు. అయిష్టంగ పుస్తకం పక్కన పెట్టి లేచాడు.

బావి దగ్గర పడతులు ఇంకా బారులు తీరి కూర్చున్నారు. చేదవుంది బావి గిలకపై- ఇంతసేపు ఎందుకు తీరికగా యెండలో కూర్చునట్టు? వంటవాడ్ని అడిగాడు.

"ఆరా....మాలపల్లినుంచి వచ్చారు."

అంటే ఏ దయగలవాడో పవితీరిక చేసుకొని తోడిపోస్తే వారికి మంచి నీరు వుంటుందారోజుకు. ఇంకా ఈ అస్పృశ్యత అంటు పెట్టుకొనే వుందా! ఈ ముళ్ళ పొదలను కూకటి వ్రేళ్ళతో పెకలిస్తేగాని లాభంలేదు.

"కులగోత్రాలు జాతులు శాఖలు కేవలం మానవ కల్పితాలు. వర్ణ వ్యవస్థ మిక్కిలి విచిత్రమైనది! పాలకుని కులమే విశిష్టమైనదిగ ఎంచబడింది. ఏ యుగమందైనా- యిప్పుడు మనమున్న పరిస్థితులకు వాటితో పనిలేదు. స్వాతంత్ర్యము వచ్చింది- ప్రతి పౌరుడికి తనదేశంలో స్వేచ్ఛగా జీవించే హక్కుంది. కాదంటానికి నీవూ- నేను ఎవ్వరం. వెళ్ళు. వారిని ఆ బావి నీళ్లు ఇష్టంగ చేదుకొని పొమ్మను పొమ్మను. తిమ్మయ్యా" అంటూ వంటవానికి చెప్పాడు.

తన ముఖంమీద ఈడ్చి కొట్టినట్లు దిమ్మెరపోయాడు తిమ్మయ్య!

అయ్యగారు చెప్పినట్లు చేదుకోనిస్తే, ఈ గ్రామంలో కలిగే అలజడి....పట్నంకాదు. ఇది పల్లె అని మరిచిపోయారు.

"అబ్బా! ప్రెసిడెంటు....వూర్లోవారు వూరుకోరు."

"వాళ్ళెవరు మధ్య" కోపం దిగమింగి, ముందు యింటగెలవమన్నారు అని తలచి "కులం దేవుడు పెట్టింది కాదు- వృత్తులనిబట్టి వచ్చాయి. ఇక పోను, పోను లాయర్ల కులం, రాజకీయాల కులం, మంత్రులు, వ్యాపారులు, టీచర్లు...." విసుగొచ్చి, "తిమ్మయ్యా! గాంధీగారు తెలుసుకదూ....ఆయన మహాత్ముడుకదూ." తిమ్మయ్య తలూపాడు.

"మీ ప్రెసిడెంటుకంటె ఎన్నో రెట్లు గొప్పకదూ. అటువంటి ఆయన వారిని 'హరిజనులు'గా చేసి మనందరికంటె అగ్రజాతిగా నిల్పి

ంచారు. పో- చేదుకోమను.... నను చెప్పమంటావా!''

నిద్రలో నడిచినట్లు వెళ్లి వారిని చేదుకోమన్నాడు. దొరగారే చెప్పారు అని నచ్చచెప్పిన మరో గంటకి చేదుకొని సంబరంగ కుండలు నెత్తిన పెట్టుకొనిపోయారు.

పంతులు చెట్టుకు కరుచుకొని చాటుగా చూస్తూ జరిగిన విషయాలు గబగబ షార్టుహాండులో డైరీలో వ్రాసుకొని పంచె జారిపోతున్నా లెక్కచేయక పరుగున ప్రెసిడెంటుగారి పంచ చేరాడు.

మీసాలు దువ్వుకుంటూ పంతులు చదివి వినిపించింది సావధానంగా విన్నాడు. వింటూ బాణాకర్రపై బరువు వుంచి నిల్చున్న పాలేరు 'వీరప్ప' వైపు అప్పుడప్పుడు చూపులు విసిరాడు.

ఇక ఏమి జరుగుతుందో వూహించుకుంటూ పంతులు గృహోన్ముఖుడైనాడు!

ఆ సాయంత్రం కాకి పాంటు- ఫీల్డు బూటు ధరించి కర్ర చేపట్టి కొండలవైపుకు బయలుదేరాడు ఇంద్రసేన్.

మత్స్యభామలు బానలను భుజాలపై నుంచుని ఒకరిపై ఒకరు ఛలోక్తులు విసురుకుంటూ కాలిబాటపై వరుసగా వస్తున్నారు. యెదురైన ఇంద్రసేన్‌ని చూసి భయభక్తులతో బాట తొలగి దూరంగా నిలుచున్నారు.

నూనె పట్టించి నున్నగ దువ్వి కొప్పుపెట్టిన తలలు మెల్లగ నిగనిగలాడుతున్నాయి. వారికి వెనుకగా నిల్చున్న జలంగుడు రెండు చేతులు నుదుటిపై జోడించి, వంగి నమస్కరించాడు!

పావన గంగను తలచించుకు వచ్చిన భగీరధుణ్ని ఆనాటి ప్రజలు చూసినట్లు తనను వీరు చూస్తున్నారనిపించింది ఇంద్రసేన్‌కు. ఆనాడు ఈలాటి పీడిత ప్రజల హృదయాలలో గాంధీగారు ఎలా నిలిచిపోయారో గదా. ధన్యజీవి .... అనుకుంటూ ముందుకు సాగిపోయాడు.

దూరాన తాను అంతకుమునుపు విన్న పాటను ఎవ్వరో ఆలాపిస్తున్నారు. కాలిబాటను తప్పించి పాట వినిపిస్తున్న వైపుకు మళ్ళాడు. దగ్గరకు వెళ్ళేకొలది ఆ పాట రాగం సరిగ్గా, మాటల ఉచ్చారణ స్పష్టంగ వినవచ్చింది. బండపై కూర్చున్న ఓ కుర్రవాడు పాడుకుంటున్న పాటలో లీనమైపోయాడు. దగ్గరలో చెవులు లేని రెండు బలిష్టమైన కుక్కలు కూర్చొని వున్నాయి. వాటిముందు పెద్ద వల వుంది. ఆ కుక్కలను వలను చూడగానే ఆ పాటలోని మాధుర్యాన్ని, భావాన్ని ఆ క్షణమందే మరచిపోయాడు. కోపం రగులుకుంది.

ఆ ప్రాంతాల పొదల్లో కుందేళ్ళు వున్నాయన్నమాట. ఒక ప్రక్క వలవేసి పొదలచుట్టూ చిన్న కంచెలా వేసి పొదలల్లో దాగి వున్న కుందేళ్ళను బెదరగొట్టి ఆ కుక్కలతో తరిమించి - వలవైపుకు వచ్చేలా చేస్తారు. బెదరి ప్రాణభీతితో భయంకరంగ వెంటాడుతున్న కుక్కలబారినుండి తప్పించుకుంటూ వలలో వచ్చి చిక్కుకుంటాయి.

కుందేళ్లను ఆ విధంగ వేట ఆడతారు.

తనెదుట నిల్చొన్న అధికారిని చూసి పైకి లేచి నమస్కారం చేశాడు పాటగాడు.

''నీ పాట బాగుంది. ఈ కుక్కలతో వేటకు రావటం బాగోలేదు- మొదటి వార్నింగ్- మరోసారి ఇలా అడవిలో చూశానంటే అరెస్టు చేస్తాను జాగ్రత్త.'' హూంకరించాడు ఇంద్రసేన్.

కళ్ళమీద పడుతున్న జుట్టు వెనక్కి నెట్టుకొంటూ నవ్వాడు. ఆ నవ్వు ఆకర్షణీయంగ వుంది. నలుపు అయినా ఆ ముఖం తీరు అందంగ వున్నట్లు గుర్తించి—

''ఏం! నవ్వులాటగా వుందా?''

''సార్! నేను వేటకు రాలేదు- ఈ కుక్కలు నావికావు.''

''ఓహో వేటగాడు లోపల కెళ్లాడన్న మాట!''

భుజంపై కర్రపెట్టుకొని వస్తున్న వేటగాడు - ఇంద్రసేన్‌ని చూసి చటుక్కున పొదలో నక్కి కూర్చున్నాడు.

''సరే! అవల పట్టుకురా'' వెనక్కి మరలాడు.

ఆ పాటవాని పేరు రాజు. హరిదాసుకొడుకు. చుట్టుప్రక్కల గ్రామాలకి వెళ్ళి, కధా కాలక్షేపం చేసి భుక్తి గడుపుకుంటున్నాడని తెలుసుకున్నాడు ఇంద్రసేన్.

''రెండు సంవత్సరాలనుండి పంటలు సరిగ్గా లేనందున హరికధలు ఎవరు చెప్పించుకోవటంలేదని - తిండిగింజలకి కరువుగవుందని నాటక ఫక్కీలో చెప్పుకుపోయాడు రాజు. ఇంద్రసేన్ మెల్లగ నవ్వుకున్నాడు.

''మరి ఉద్యోగం సంపాదించే చదువు చదవకపోయావా?'' అన్నాడు.

''ఆర్థిక యిబ్బందులు ... వున్న వూర్లో బడి వుంటే ఇంటిపట్టున ఇంత అన్నం తిని చదువుకోవచ్చు. పట్నం వెళ్ళి చదువుకోవాలంటే మా పేదవారికి చెల్లుతుందా?" అన్నాడు.

ఆ వూరికి హైస్కూలు రానీయకుండ జాగ్రత్తపడ్డారు గ్రామ పెద్దలు. బీద బిక్కి చదువుకుంటే ఇంకేమైనా వుందా తమ గ్రామం పాడై పోదూ? ఆ చదువువల్ల ఎన్ని అనర్థాలు!

గ్రామములోని సమాచారాలు చాలవరకు రాజుదగ్గర విన్నాడు. ఆలకిస్తూనే అడవి నలు మూలలా పరికించాడు. దట్టమైన అడవి. ఎర్ర చందన వృక్షాలు ఏపుగా పెరిగి వున్నాయి. దేశ సంపద- జాగ్రత్తగా కాపుకాయాలి. ఎండలు ముదరక మునుపే ఫైర్‌లైన్స్ కొట్టించాలి. చిన్న నోటుబుక్కులో చేయించవలసిన పనులు ఇవ్వవలసిన ఇన్‌స్ట్రక్షన్స్ వ్రాసుకున్నాడు.

రాజుకు ఏదైన పని ఇవ్వాలని తలచి, ''ఏం చదువుకున్నావు? ఏం పని చేయగలవు?'' అన్నాడు.

''ఆరు వరకు చదువుకున్నాను; హార్మోని, మద్దెల వాయించగలను.''

ఇంద్రసేన్ పెద్దగ నవ్వాడు. ''రేపు కనపడు- వేటగాడికి ఆ వలని యిచ్చేసి- కుందేళ్ల జోలికి పోవద్దని చెప్పు.

చీకటి పడుతుండగా ఇంటికి చేరుకున్నాడు ఇంద్రసేన్. బల్లపై భోజన పదార్థాలు అమర్చిన వంటవాడు వెళ్ళక అలాగే నిల్చున్నాడు. అతని ముఖంలో తాను విన్నవార్త చెప్పాలన్న తొందర కానవచ్చింది.

''ఏమిటోయ్'' అన్నాడు ఇంద్రసేన్.

''అబ్బా! ఆడవాళ్ళు నీళ్లు చేదుకొని పోతుంటే ప్రెసిడెంటుగారి పాలేరు- 'వీరప్ప' వారిని అడ్డి కుండలు పడగొట్టి ఆడవారిమీద చెయ్యి చేసుకుంటే వాళ్ళ మగమనిషి అడ్డొస్తే ఆడి బుర్ర పగలగొట్టాడు....''

అచేతనంగా వుండిపోయాడు ఇంద్రసేన్.

"నేను చెప్పలేదా అబ్బా! ఈ పూరి మడుసులు వూరుకోరని" ఇంద్రసేన్ రక్తం కుతకుతమంటు వుడికిపోయింది. ఆ స్త్రీ నవ్వులు ఆ క్షణంలోనే అంతమై వుంటాం. తాము అనుభవిస్తుం స్వాతం త్ర్యమా? పాలిస్తుంది ప్రజాప్రతిని ఎలా? లేక హిట్లరా?

భోజనంచేయక హరిజన డకి బయలుదేరాడు. లాంతరు పట్టుకొని వెనకనే పరుగెత్తుకు వచ్చాడు. ప్యూను! గుడిసెముందు ఈత చాపపై పడుకోబెట్టారు హతుడ్ని. ఆడవాళ్ళందరు కుమిలి కుమిలి ఏడుస్తూన్నారు. ఇంద్రసేన్ నిచూ: ఏడ్వటానికికూడ భయపడినట్లు నోట్లో పైటకొంగులు దోపుకున్నారు. మగవాళ్ళందరూ దిగాలుపడి కూర్చున్నారు. ఇంద్రసేన్‌కి చ పాలని ఒకతను ముందుకువచ్చి ముసుకు తొలగించాడు. రక్తంతో గడ్డకట్టుకుపోయిన ఆల భయం కరంగ వుంది. నుదుటిమీద చేతు జోడించి—నమస్కరించినది అతనే. తెరుచుకొని అతనికళ్లు ఇంద్రసేన్‌నే చూస్తున్నాయి. శవాన్ని పెట్టుకొని కూర్చున్నారేం! పోలీసుకు రిపోర్టు వెళ్లిందా! గ్రామ మును సబు వచ్చాడా?

అతనిని కొట్టి చంపిన అత న్ని మీరు చూశారు కదా! హంతకుడు తప్పించుకోలేడు అని వోదార్చాడు.

పొలంలో పనిచేస్తున్న మరో యిద్దరు చూశారు. బలమైన సాక్ష్యం. కంట సాక్ష్యం వుంది.

బాధ్యతగల పౌరుడిగా తా ను చేయవలసినది చాలా వుందని తలచాడు ఇంద్రసేన్. పోలీసుకు రిపోర్టు పోయింది.

మరునాడు శవపంచాయితీ జరిగింది. వీరప్ప కర్రతో చావబాదాడని చూశామని సాక్ష్యం చెప్పారు!

ఇన్స్పెక్టరు అందరిదగ్గర స్టేట్‌మెంట్స్ తీసుకున్నారు. శవాన్ని శవపరీక్షకు వీరప్పని పోలీసు స్టేషన్‌కు తీసుకుపోయారు. ప్రెసిడెంటుగారు మీసాలు దువ్వుకుంటూనే వున్నారు.

ఇంత సులభంగ హంతకుడు లొంగిపోతా డనుకోలేదు.

అదోమాదిరి తృప్తితో తనపనిలో నిమగ్నమైపోయాడు. అలవాటుప్రకారం వాహ్యాళికి పోతున్న ఇంద్రసేన్ యెదురుగా రాజు వచ్చాడు. అతని ప్రక్కనో పడుచున్నది. జుట్టును పైకి ఎగదోస్తూ "నమస్కారంసార్" అన్నాడు. అర్థకంగ పక్కనున్న పిల్లవైపు చూశాడు.

వయసొచ్చిన నునుపుదనంతో పెటపెట లాడుతుంది. శరీర చ్ఛాయలో కలసిపోయే నల్లచీర మోకాళ్ళవరకు మినీసారి ఇంకా చూస్తే బాగోదు. చూపులు మరల్చుకున్నాడు. హుందాగా.

"రామి! సార్, దిక్కులేదు. తమరి బంగళాలో పని చేస్తుంది."

"అమ్మగారు వచ్చాక రమను."

"అందాక బోకులు తోమి, కసువులు వూడ్చాలిగా. అయ్యా" చిదానందంగ నవ్వుతూ పలికింది రామి. గట్టిగా వున్న పలువరున తళుక్ మంది.


"ఇప్పుడు అవసరం లేదు." ముందుకు వెళ్ళిపోతూ రాజుతో హాస్యమాడుతూ వెళుతున్న రామిని క్రీగంట చూసాడు!

బ్రాలో బిగింపబడిన రొమ్ములు స్వేచ్ఛగా కదులుతున్నాయి. ఒక్కసారి చెయ్యి తగిలించాలనిపించే వంపు సొంపులు దానివి!

మినిసారి-లోజాడి వేసుకోక పోవటం, మగవారితో ఫ్రీగ ఫలో క్కులాడటం, పట్నవాసులు చేస్తే అది అతి నాగరికత-పల్లెవాసులు చేస్తుంది అదే కాని వారు అనాగరికులు.

మరో బాటగుండా అడవిలోకి వెళ్ళాడు ఇంద్రసేన్. ఎత్తుగ వున్న స్థలములో బండమీద నిల్చున్న పశువుల కాపరి అల్లంత దూరంలో ఫారెస్టు ఆఫీసరుని చూసి చెవులు గంగురు మనేలా 'వూల' వేశాడు. రిజర్వ్ ఫారెస్టులో ఇష్టంగ మేస్తున్న మేకలు, ఆ సంజ్ఞ విని తల లెత్తాయి. మరో పిల్లడు కర్ర అదిలించగా వురకలు వేస్తూ గెంతుతూ అడవిలోనుంచి ఇవతలకి వచ్చి అంతే వేగంతో తుప్పల్లో దూరి పోయాయి.

ఆ వూల విన్న ఇంద్రసేన్ పరుగు తీశాడు.




ఇంద్రసేన్‌ని కలుసుకున్న రాజు "లాభం లేదు సార్. మేక లన్నీ అన్ రిజర్వులోకి వెళ్లిపోయాయి" అన్నాడు. మేకలు ఎదుగు తున్న మొక్కలను ఎదుగుతున్నట్లే చివరలు తినివేస్తాయి. అడవికి చాలా నష్టం. ఆవులు గేదెలు - అడవిలో మేసినా నష్టముండదు. మేకలు మాత్రం అడవిలోకి పోనియరు మేకలను దొంగతనంగ మేపు కుంటారు. సాలుకు ఇంత అని లంచం తీసుకొని ఫారెస్టు గార్డు మేపుకోనిస్తాడు.

కంచె చేను మేసిన రీతి, తమ దేశానికి కలిగిస్తున్న నష్టాన్ని గుర్తించలేక పోతున్నారు.

కాని పై ఆఫీసర్లు వస్తారని ఒకడు ఎప్పుడు దారి కాస్తు వారి జాగ్రత్తలో వారు వుంటారు.

నిస్సహాయంగ గుంపులు గుంపులుగ పోతున్న మేకల వైపు చూశాడు ఇంద్రసేన్.

"రాజు! పని ఇస్తాను. రేపు వచ్చి చేరు."

"ఏం పనిస్తార్!" అన కిగా ాడిగాడు.

"వాచర్-ఫారెస్టు వాచర్."

"క్షమించాలి సార్! ఆ పః వద్దు! నన్ను నమ్మి నాకు ఉద్యోగం ఇచ్చారు మీరు. ఇక్కడి ాన్యాయాలన్నీ చెప్పాలి మీకు. వారి రహస్యాలు చెప్పిన నన్ను బ్రత ీయరు సార్."

"కళ్లు వున్న కబోదిలా బ్రత ి. నోరున్నా, మూగ బ్రతుకు బ్రతకాలి. ఏదో పాటలు పాడే వాణ్ని ఇలా బ్రతుకనీయండి సార్!"


"...... ......"

"దయవుంచి బంగళాలో ాడివుండే పని ఇప్పి ంచండి సార్!"

ఇంద్రసేన్ నడక సాగించాడు

"సార్! మీరు మంచివాళ్లు-అ ను సార్."

'రామిని పనిలో పెట్టుకోవద్దు.' తనవైపు చూస్తున్న ఇంద్ర సేన్‌తో, "అవును సార్! రామి ప్రె డెంటుగారి మనిషి. మిఃమ్మల్ని వల్లో వేసుకోటానికి రామిని పంపాడు. తపస్సు చేసుకొనే ముఃలను




చెడగొట్టటానికి మేనక-తిలోత్తమలను పంపితే, మా ప్రెసి ంటు మంచివారిని చెడగొట్టాలని, రామిని-చం ద్రిని పంపుతారు!"

రాజు మాటలకి ఇంద్రసేన్ నవ్వ కుండ వుండలేక పోయాడు. రాజు కూడ నవ్వాడు.

"ఆయన సంగతి నీకు బాగా తె ుసినట్లుందే."

"అవును సార్! వారి నిమ్మ తో ట చూట్టానికి మా తండ్రిని పెట్టుకున్నాడు. వారింటి ప్రక్కనే ఇల్లు ేయించి ఇచ్చాడు. ఈ నే దుర్మార్గుడు.

అమ్మగారు కూతుర్లు చాలా మం చివాళ్లు. అమ్మగారి ంచి తనమే ఆయన్ని ఇంతకాలం కాపాడుతు వస్తుంది."

ఇంట్రస్టుగా వింటున్న ఇంద్ర న్‌కి అలా చాలా కబుర్లు చెప్పి వినిపించాడు.

పెద్దమ్మాయి వరలక్ష్మి. పదహా సంవత్సరాలు. అంందంగా వుంటుంది. ఇంకా పెళ్లి చేయలేదు. ంచి ఉద్యోగస్థుడికి ిచ్చి చేయాలని వున్నాడు. కుమారుడు బ స్తీలో చదువుతున్నాడు. కాన్వెం టులో చిన్న అమ్మాయి లలిత.

ఇంటికి చేరువైన ఇంద్రసేన్‌కి నమస్కారం పెట్టి 'సార్ రేపు బంగళాకి రమ్మంటారా.'

కాసేపు ఆలోచించి "సరే....రా" అని నీవు మేనక తిలో త్తమ్మల్లాగ...." అంటూ నవ్విన ఇద్రసేన్‌తో.

"తప్పు కాదా సార్! నమ్మిన వారిని ద్రోహం చేయను సార్. ప్రాణమైన ఇస్తాకాని."

"ఓ. కె!"

రాజు సంతోషంగా పాట పాడుకుంటూ వెళ్ళిపోయాడు.

ఆలోచనల్తో నింగికేసి చూస్తుండగా కొండ క్రిందనుంచి బుసబుస మంటూ రాకాసి పాములా ఎర్రని మంట చంద్రుని కబ ళించటానికా అన్నట్లు పైకి ఎగబాకింది.

స్వగృహం దహనమై పోతున్నట్లుగ అచేతనుడై పోయాడు. చూస్తుండగానే నలువైపులా మంటలు.

అగ్ని తన ఏడు నాలుకలు చాచి ఖాండవవనం దహించిన రీతిని ఉత్సాహం చూపిస్తున్నాడు.

ఏ స్వార్థపరుడో చేసిన పనికి కొన్ని వేల విలువచేసే ఆ వనం ఆ గిరిపై తగులబడిపోతూంది.

పచ్చిక మేసే పశువులకు ఎండిన గడ్డిపోచలు మూతులకు గ్రుచ్చుకోకుండ ఎండు గడ్డికి నిప్పు అంటిస్తారు. అది ఇంతయి అంతయి అడవి అంతా వ్యాపించి పోతూంది. ఆ అడవిని ఆశ్రయించి వున్న జంతువులు, పక్షులు దిక్కు-తోచక ఎంతగ అల్లాడి పోతున్నాయో పెంపుడు జంతువుల గురించి బాధ పడినట్లు ఇంద్రసేన్ మనస్సు బాధపడుతుంది. గిరు లుపై నున్న అడవి మాత్రం కాలిపోతుందను కొన్నాడు కాని హరిజనవాడ అగ్నికి ఆహుతి అవు తున్నట్లు తెలుసుకోలేకపోయాడు.

తెలతెలవారు తుండగనే తన సిబ్బందితో జీపులో ఫీల్డుకి వెళ్ళిన ఇంద్రసేన్ మెల మెల్లగా సూర్యుడు క్రుంగు వేళకి ఇంటికి చేరు కున్నాడు. అలసిన శరీరంతో, త్వరగా నిద్రపోయాడు.

ఓ రోజు రవిగాంచనవి-కాంచిన విషయాలెన్నో వినిపించు దామని చాటుగ వచ్చిన రాజు, దొరగారు నిద్రపోతున్నారని తెలిసికొని వెళ్లి పోయాడు.

మరునాడు ఆఫీసుకు వచ్చిన వీరప్పని చూసి, భృకుటి ముడుచు కొని, కళ్లు ఆశ్చర్యంగ ప్రశ్నించాయి. ఖాకా కర్ర పట్టుకొన్న వీరప్ప వినయంగ వంగినా అతని నొసలు వెక్కిరిస్తుండగా దోసిట్లో వుంచు కొన్న కవరు బల్లమీద వుంచాడు.

"కలెక్టర్ వస్తున్నారా!"

పంతులు తన స్థానము నుండి ముందుకు వచ్చి "చిత్తం! హరిజనవాడ అగ్ని ప్రమాదం వాటిల్లినది కదా సార్. దగ్గరలోనే కాంపు చేస్తున్నట్టు...."

పంతులు మాటలు వినిపించుకోలేదు ఇంద్రసేన్.

హరిజనవాడ అగ్ని ప్రమాదానికి ఎట్లా గురైంది? ఖైదులో వుండవలసిన వీరప్ప ఎట్లా, ఎప్పుడు బయటికి వచ్చాడు?

వీరప్ప మీద సాక్ష్యం తేలిపోయింది. అతడు కొట్టగా ఎవ్వరు సరిగ్గా చూడలేదట. ఇంద్రసేన్ మనోభావాలు చదివినట్లుగా పంతులు "వారు ఎప్పుడు ఇంతే సార్. పిరికి వెధవలు పోలీసోళ్ళకి భయపడి ఆ రోజు అలా చెప్పమంటే చెప్పారని చెప్పారు. అది వాళ్ళకి వీళ్ళకి ఇది మామూలే సార్—మధ్య పోయిన వాళ్ళని పూల్ని చే...."

ఇంద్రసేన్ కళ్ళు చూసి టక్కున నోరు మూసుకున్నాడు పంతులు.

'భగవంతుడా నీవు చూస్తున్నావా!!'

దిగ్గున లేచి కుటీరాలు కాలిపోయిన చోటుకు వెళ్ళాడు. చెట్ల నీడను కొందరు వుంటె నగం కాలి పడిపోయిన గోడలపై చిరిగిన బట్టా, గోనె, పరచుకొని దానిక్రింద కాలం గడుపుతున్నారు.

వారి స్థితికి కడుపు దేవినట్టయింది. కాని వారు తమ స్థితి సహజ మన్నట్లు గడుపుతున్నారు. వారు అమాయకులా? లేక అలా నటిస్తున్నారా అనిపించింది.

వీరప్ప కొట్టుతుండగా చూసిన సాక్షి-ఇంద్రసేన్‌ని చూసి ముఖం చాటు చేసుకున్నాడు.

నిజం పలికినందుకు వాడి నివాసమే గాక, పొలెం అంతా కాలి మసి ఐపోయింది. ఇక వాడు, వాని మడుసులు ప్రాణాలతో నిలిచేరా?

"కొత్త బాబయ్యకుర్రాడు. పెపంచం సంగతి తెలీదులాగుంది" అనుకుంటూ చెట్టు చాటుగా చూస్తున్న అతనిని చూసి 'ఛా' అనుకొని వెనక్కి వెళ్ళిపోయాడు ఇంద్రసేన్.


కలెక్టరుగారికి యేర్పాటు చేసిన వసతి గృహమందు ఆ చివరి నుండి ఈ చివరి వరకు పందిరి వేసి. రంగు కాయితాల తోరణాలు గట్టారు. గొప్పింట్లో పెళ్ళి జరుగుతున్నంత హడావుడిగా వుందా గ్రామం. సన్నాయి ఒక్కటే తక్కువనుకుంటున్న సమయంలో మేళ తాళాలు వీనుల విందు చేసాయి.

బాండు మేళాలతో కలెక్టరుగారిని వారి సిబ్బందిని ఆహ్వానించారు గ్రామ పెద్దలు. మోకాలి క్రిందుగా వ్రేలాడే వైజయంతీ మాలలతో కలెక్టరుగారి మెడను నింపారు.

కలెక్టరుగారు హరిజనవాడకు వెళ్ళి వారికి వచ్చిన ఆపదలను ప్రెసిడెంటుగారి నోటి నుంచి విని సానుభూతి ప్రకటించారు. పడిపోయిన ఇండ్లు, గుంపులుగా నిల్చున్న పెద్ద వాళ్ళకంటె ఎన్నో రెట్లు ఎక్కువగా ఆచ్ఛాదనం లేని పిల్లలే ఎక్కువగా కనుపించారు. మరో వినోద కాలక్షేపానికి నోచుకోని ఆ పేదవారి కంటికి కనుపించే రిక్రియేషన్ తమ భార్యలే. మరి అంతమంది పిల్లలు వుండటంలో ఆశ్చర్యం లేదు.

"ఐ, సీ. ఈ ఫెలోస్‌కి మరో పని లేనట్టుంది." అని భావ గర్భితమైన జోక్ వేశారు కలెక్టరుగారు.

నవ్వుతూనే ఒక్కొక్క ఇంటికి వంద రూపాయలు సాంక్షన్

For
All Your Requirements
in Books
Please Contact

NAVODAYA PUBLISHERS
VIJAYAWADA 2 • GUNTUR 2

చేశారు. ఆ వంద రూపాయలల్లో వారికి ముట్టేది పాతికో పరకో. తక్కువ డబ్బు పెద్దల పెట్టెల్లోకి పోయింది.

"ఎన్నిసార్లు ఈ విధంగ ఎన్ని వందలు ఇస్తారు ఒక కాలనీగా ఇండ్లు కట్టి ఇస్తే బాగుంటుంది" ఇంద్రసేన్ సలహా ఇచ్చాడు. డ్రాట్ రిలీఫ్ క్రింద చాలా డబ్బు వుంది. అలాగే చేద్దాం అని ఒప్పుకున్నాడు కలెక్టరు.

బావి గాక రెండు బోరింగ్ పంపులను కూడ సాంక్షన్ చేశారు. అయన్ని వేనోళ్ళ పొగడటం మొదలు పెట్టారు కారణ జన్ముడని. "నాదేముంది, గవర్నమెంటు ఇచ్చింది. అది మీకు ఇస్తున్నాను, అన్నాడు వారి పొగడ్తలకు పరిపిపోతూ!

కలెక్టరు గౌరవార్థం ఇచ్చిన విందు బ్రహ్మాండంగ వుంది. అతి రుచికరమైన నెమలి మాంసం తింటూ, ప్రెసిడెంటు చెప్తున్న మాటలను శ్రద్ధగా అలకిస్తున్న కలెక్టరుని చూసి, అంతకు మునుపు అతను చేసిన వాగ్దానాలు ఎంతవరకు అమలు జరుగుతాయోనని తలంచాడు ఇంద్రసేన్.

ఆ రాత్రి విందుతోపాటు ముఖ్య ఉద్యోగస్థుల సర్వేంద్రియాలకు సంతర్పణ చేసారు రామి-చంద్రికలు.

రోజులు గడుచుకొంటది ఇంద్రసేన్ ఆ గ్రామీణ వాతావరణానికి ప్రజల చిత్తప్రవృత్తులకు అలవాటు పడ్డాడు. ఆ ఊరి ప్రెసిడెంటు పరువు-పవర్ నిలుపుకోటానికి ఎలాంటి అఘాయిత్యాలు చేయటానికి కూడ వెనుదీయడని తెలుసు కున్నాడు

పొలములో పనిచేసే కూలీలకు ఆ రోజు కూలి ముట్టుతుందన్న నమ్మకం వారికి వుండదు. మరలా దేశం బాగుపడాలంటే పల్లె పల్లెకు మరో గాంధీ పుట్టాలి. ఇంద్రసేన్ పడక మీద వుండి. కిటికీలో నుంచి వరండాలో పడుకున్న రాజును చూసాడు.

రాజుకు ఆఫీసు వాచర్‌గా ఉద్యోగం ఇచ్చిన రోజు చంద్రిని వెంటబెట్టుకొని వచ్చాడు. చంద్రి చూడకుండ ఇంద్రసేన్ కళ్ళల్లోకి చూసి నవ్వాడు.

"అమ్మగారు రానీ. అప్పుడు ఈ నిమనిషితో పని వుండదు. ఆమెగారు ఇష్టపడాలి. మనదేముందోయ్ రాజూ."

చంద్రి మూతి మూడు వంకలు తిప్పుకుంటూ వెళ్ళింది.

"సార్. అమ్మగారు రారు."

"నీకు చెప్పారా?"

"సార్, మీకు అమ్మగారు లేరని పెళ్లి కాలేదని పంతులు గుమాస్తా చెప్పారు. చిన్న పుస్తకం కోనుంచి చదివాడు సార్. అందుకే చంద్రికని పంపారు ప్రెసిడెంటు గారు."

"ఈ సీక్రెట్ సర్వీస్ ఎప్పటి నుంచి."

"ఎప్పటి నుంచో వుంది."

"మీరు తొంగుంది, లేచింది. ఎవరితో ఎప్పుడు మాట్లాడింది ఎక్కడికి వెళ్ళింది. ఎప్పటికప్పుడు చిన్న బుక్కులో ఎక్కించేస్తాడు."

ఇది కొత్త విషయం ఇంద్రసేన్.

ఇలాటి క్షుద్రులు వుండబట్టే డిపార్టుమెంటు పాడైపోతుంది. పంతుల్ని ఏమి చేయటమా? ఎలా మార్చాలి. పుట్టుకతోవచ్చిన బుద్ధులు పుడకలతో మానిపోవు. ఆలోచనలు ముసిరి గొనగా నిద్ర దూరం అయింది! చీకటిలో అందరి కన్ను మూసే వేళ అతి మెల్లగ ఓ స్త్రీ ఆకారం లోనికి వచ్చింది. ఆ పరిసరాలు బాగా పరిచయం వున్నట్లే నేరుగ రాజు దగ్గరకు వెళ్ళి ముసుగు పెట్టుకున్న దుప్పటిని తొలగించింది. రాజు లేచి కూర్చున్నాడు.

"నిద్ర మొగమా! లే! అమ్మాయిగారు పిలుస్తున్నారు."

ఆ మాటలు విన్న ఇంద్రసేన్ వులిక్కిపడ్డాడు.

"రామీ, మెల్లగ, మాట్లాడు. బాబుగారు లేస్తారు."

"లెగు-దబ్బునరా."

"రామి, నేను రాను. నీవెళ్లి పో."

"ఇంత పిరికి సన్నాసేంటి! నీవు మగవాడివి కాదు.... నెగు పద. నేను వున్నాగా" ధైర్యం చెప్పసాగింది. రాజు మౌనంగ వుంటే "ఏంటి. మహరాజులా ఆలోచిస్తున్నావా."

"రామి. అమ్మాయిగారు ఎక్కడ నేనెక్కడ. అజగజానికి వున్నంత దూరం వుంది. ఇదేం బాగోలేదు. అమ్మాయిగారు, ఈ బాబు గార్ని చేసుకుంటే బాగుంటుంది."

"ఛీ-దరిదర ప్పెద్దమ్మ. బెంగ పెట్టుకోకు. బాబుగార్ని నేను చూసుకుంటాలే" నవ్వి. "వస్తావా రావా ఆడ అమ్మాయిగారు బాధ పడిపోతుంది" రాజు జుట్టుపట్టి పీకుతూ అంది. "అబ్బా" అన్నాడు.

"రాజు. నేను నిన్ను ప్రేమిస్తున్నా...." కిసుక్కుమని నవ్వింది. "లేస్తావా.... లాక్కుపోనా."

రామితో గేటువరకు వెళ్లాడు. మరి కాస్తసేపు ఘర్షణపడ్డారు. తిరిగి వస్తున్న రాజును లాక్కుపోవటం ఆ చీకట్లో ఇంద్రసేన్ చూశాడు.

మరో నిముషానికి చెట్టు చాటునుంచి మరో ఆకారం కదలి పోవటంకూడా చూశాడు. తర్వాత ఎంతగ ప్రయత్నించినా నిద్ర పట్టనంది. రాజు ఆపదలో చిక్కుకున్నాడనిపించింది.

పవర్ వున్న ఉద్యోగస్తుడికి ఇవ్వాలనుకున్న ప్రెసిడెంటుగారికి ఏమాత్రం అనుమానం తగిలిందా....

రాజు ఈ గ్రామంలో కాదు కదా. ఈ ప్రపంచంలోనే వుండడు. నిద్ర ఎప్పుడు పట్టిందో ఇంద్రసేన్‌కే తెలియదు. తూర్పు తెల్లబడుతుండగా మెలకువలో చూశాడు. రాజు ముసుగు పెట్టుకొని నిద్ర పోతున్నాడు! రాజుతో మాట్లాడుదామని తలచాడు కాని, ఆఫీసుకు పోగానే ఆ సంగతి మరచిపోయాడు.

రాత్రి రాజు చాప పరచుకుంటుండగా—

"రాజు! నీవు వచ్చి గదిలో పడుకో" అని పిలిచాడు.

ప్రమోషన్ వచ్చినంత సంబరంగ మంచానికి కాస్త దూరంలో పరచుకుంటూ "సార్! మీరు ఎక్కడికి వెళ్ళితే అక్కడికి వస్తా. ఏ ఊరు పోయినా సరే."

"నాతో వస్తే నిన్ను ప్రేమించినవాళ్లంతా ఏమైపోతారు?"

"సా....ర్" కాళ్ల దగ్గర కూర్చున్నాడు రాజు.

'రాజూ' అంటూ తల పట్టి పైకెత్తాడు. వాడి కళ్లనిండా నీరు. నొచ్చుకుంటూ "రాజూ రాత్రి నేనంతా విన్నాను. అసలేమిటి విషయం."

విషవలయంలో చిక్కుకొ కు-సినిమాలో జరిగినట్లు జరగదు-రాజా ఇది జీవితం."

"నాకు తెల్సుసార్....అ మ్మాయిగారు నన్ను ప్రేమిస్తుందని తెలిసిన దగ్గరనుండి నేను దూరం గా వుంటున్నా..."

"నీవు ప్రేమించటల్లేదా" తేలిగ్గా నిట్టూర్చాడు. తలవంచుకున్న రాజా సిగ్గుగా నవ్వాడు.

"అమ్మాయిగార్ని మీరు ...స్తే మీరు ప్రేమిస్తారు.

"అంత అందంగా వుం ందా"

"చాలా మంచివారు.... న్ను ప్రేమించటంలోనే చిక్కు-వచ్చింది."

"రాజా! నిజం చెప్పు....అ మ్మాయిని ప్రాణపదంగా ప్రేమిస్తుంటే చెప్పు. మీ యిద్దర్ని ఎక ..డికైనా తీసుకువెళ్లి పెళ్లిచేస్తా."

రాజా కళ్ళల్లో ఆశ ఒక్క క్షణం మెరిసి మాయమైంది.

"సార్ అమ్మాయిగార్ని పెళ్ళి చేసుకోవాలంటే మరో జన్మెత్తి మీ పుట్టుక పుట్టాలి. కథలుచెప్పి ...లం గడిపేవాణ్ని. అంత ఆశ నాకు లేదుసార్. ఉంటే విన్నవే అమ్మా యిగారితో వెళ్ళిపోయి వుండేవాణ్ని. చూస్తూ మాస ...అమ్మాయిగారు లేచిపోయిందన్న పేరు తీసుకురా ను సార్...."

ఇన్ని గొప్ప ఆలోచనలు ... రాజును చూసి మనస్సు నిండిపోయింది.

రాజా భుజం ప్రేమగ త ... "రాజు నిన్ను అభినందిస్తున్నా ఇకనుంచి నీ భవిష్యత్తు చూసే బాధ్యతనాది" ఇంద్రసేన్ చేతులు దోసిటివుంచుకొని కళ్ళకి అద్దుకున్నాడు.

యే ఒడిదుడుకులు లేకుం త రోజులు దొర్లిపోసాగాయి.

ఓరోజు బావిదగ్గరవున్న ...జుదగ్గరకు రామి వస్తూనే,

"రాజా ఈ బాబుగార్ని ...వే కట్టేసుకున్నావేటి—గడపదాటి బయటికి రాకు ...వు."

దగ్గర్లో ఎవ్వరూ లేరని చు సి "పెసిడెంటుగారి కో..లు పీకేద్దామంటే—ముదనష్టపోడిలాగ ము కుక్కొని పోతున్నావు....బెదురుగొడ్డు—ఈ బాబుగారొంటివారిని ఎంతమందిని చూశాను.

"రామి...." అంటూ ఇం ...కి చూపులు మరల్చాడు.

"పీ బాబుగారు నేరు....ఆ ...సులోవుంటే గిలా వచ్చా....ఏమంటావో....వవళోజవాలకవి....ఇం ... ఆదోరంత వెళ్లుతున్నారు రాతిరికి. ఆడెనిదర...." వోరగ చూసింది. తనపాటికి నీళ్లు చేదుకుంటున్న రాజా చొక్కాపట్టి లాగుతూ-ఏదీ వు మగాడివే—బూతుమాటపలికి-పకపకా నవ్వింది.


రాజా కళ్ళు ఎరుపెక్కా-యి "అద్దదీ పూలరంగడిలా రావాలిమావా. పూవులాంటి అమ్మాయిగా ...ని లేపుకుపోవాలి మగాడివైతే.... ప్రేమవుందని అమ్మాయిగోరుము ...ు కూశావు మరి ఈ బెట్టెందుకో పెసిడెంటుమావ అలక తీరుత్తాడు ..." బుగ్గ సాగదీసింది.

వంటవాడు నీళ్లు కావలసివచ్చి "రాజు" అంటు ఇవతలకివచ్చి ఎవ్వరూరామి.... అంటు సరసనవచ్చి చేరాడు. ఆడదానిలా అన్నిపన్లు చేత్తున్నావు. మీ దొరగార్కి ఆడమనిషి పనికిరాదు నీకు మాత్రం ఎందుకు—మోచేత్తో పోపోటు పొడిచి వెళ్లింది. రాజుకు సైగ చేసింది.

విసవిసలాడుతున్న రామిని చూశాడు ఇంద్రసేన్. వరండాచివర గోడకానుకొని పరధ్యాన్నంగ వున్న రాజునుచూసి-ఇంట్లోకి వచ్చాడు.

"అమ్మాయిగారు అమాయకురాలు కనుకనే తనలాటి వాడికి మనసిచ్చానని ఏడుస్తుంది. అమ్మాయిగార్కి అన్నమయినా పెట్టే తాహతు వుందా! అని సరిపెట్టుకున్నా వరలక్ష్మిని చూడాలనిపించ సాగింది.

"ఒకే ఒకసారి బుగ్గలు నిమరాలి. అమ్మాయిగార్ని తాకాలంటేనే ఎలాగో వుంటుంది! పెళ్లి చేసుకుంటే కాపరం చేయగలడా అసలు." ఆలోచనలోవున్న రాజు దగ్గరకు వచ్చినిల్చున్న ఇంద్రసేన్‌ని చూడనేలేదు.




రామివచ్చి ఏదో రాయభారం నడిపి వుంటుంది. పిల్లవాడు తట్టుకోలేకున్నాడు భావోద్రేకంలో బాధపడుతున్నాడు ఆవైపు ఆకర్షణ చాలాబలంగ వుంది మహా మహా తపస్వుగాళ్ళే తలక్రిందులయ్యారు. పిల్లాడికేం తెలుసు వుండేలుదెబ్బ. తగలకుండా చూడాలి—

రాజును వెంటబెట్టుకొని—కొండలపైపుకు షికారుకు వెళ్ళాడు.

వరలక్ష్మి ప్రేమ వుంటే చాలు అనుకుంది! ప్రేమతోనే జీవించేయవచ్చు అనుకుంది. తనువు మనస్సు రాజు సమక్షం కోరుతున్నాయి. రాజుకు ధైర్యంచెప్పి తనతో వచ్చేలా చేయాలి. పట్నం వెళ్లి పెళ్లిచేసుకుంటె చాలు. రామి, అన్ని యేర్పాట్లు చేసుకోవాలి. ఈరోజు వచ్చిన సమయం మరో రోజురాదు సంచిలో తన బట్టలు కొన్ని కుక్కింది. తాను దాచుకున్న డబ్బు సొమ్ములు. బట్టలమధ్య వుంచింది.

ఎవ్వరూ లేనిసమయంచూసి తోటలో బావిప్రక్క పొదలో దాచింది.

ఆ సాయంత్రం కావలసిన వస్తువులుతెచ్చి ఇచ్చిపోతున్న వీరప్పతో నాలుగు నిమ్మకాయలు కోసే పట్రా అంది అమ్మగారు.

నిమ్మకాయలుతెచ్చి ఇచ్చి పోతూ పోతూ ఇందాక తాను పొదలోచూసిన సంచిగురించి ఆలోచిస్తూ ఎందుకయినా మంచిది.... ఇంటి వ్యవహారం అయ్యగారి చెవేస్తే మంచిది. అని తలచాడు!

చిక్కనైన చీకటిలో ప్రెసిడెంటుగారు-తోటలోకి ప్రియుచ్చులా దూరాడు! వీరప్ప చూపిన సంచిని చూశాడు! పెద్దకూతురు వరలక్ష్మి దుస్తులుచూసి కోపమో తాపమో దుఃఖమోకాని గడ గడ వణికి పోసాగాడు.

"వీరా....ఎవరై వుంటారు?'

"నాకు తెల్వదు...."

చీకట్లో కూడ టార్చిలైటుమీద అతని చేతులు బిగుసుకోవటం చూసి.

"రాజుగాడేమోనని అనుమానం మాత్రమే బాబు"

"రాజుగాడు ఎక్కడవున్నాడో గాలించు వాడిని వెంటాడు."

ముసుకేసుకుని గోడవారగ నడుస్తున్న రామి పగపట్టిన నాగులా పోతున్న వీరప్పని చూసి అక్కడికక్కడే స్థంబించిపోతూ "ఓరి నాయనో" గుండెలమీద చేతులు వేసకుంది.

కళ్ళమీది జుట్టును వెనక్కినెట్టుకుంటూ మాటకుముందు వచ్చే రాజు కళ్ళముందు నిల్చాడు.

నాగును అనుసరించిపోయే నాగినిలా వీరప్పనీడలో పోయింది, ఫామెస్టు బంగళావైపు పోతున్న వీరప్పనిచూసి అంతా ముగిసిపోయిందనుకొంది. ఆ క్షణంలో ఆ ఇంట్లో లైటు వెలుగుతున్న జాడలేదు. ఇంటిముందు చెట్టు నీడలో నిల్చున్నాడు వీరప్ప గవర్నమెంటు ఆఫీసరు ఇంట్లోకి నేరుగపోను జంకాడు. వంటవాడు వెనుక వరండాలో పడుకొంటాడు. కొంతదూరం వెనకివెళ్లి అక్కడనుంచి ఇంటి వెనుకకు వచ్చిండి రామి. వంటవాడి గుర్రు వినిపిస్తూనే వుంది. అతి చేరువలో వుండి మెల్లిగ లేపుతున్న రామినిచూసి ఏ కామినీ పిశాచో నని మిడిగుడ్లు పెట్టాడు.

"ఛీ ఈ మగవాళ్ళకి ఇంత బెదురేంటి!? నేనే రామిని అంది."

"మీ దొరవారున్నారా" అప్పటికి తేరుకున్న అతను "లేరు" అన్నాడు. "మరి రాజో" అంది.

"వాడా! వాడూ వెళ్లాడు! ఎర్రచందనపు దొంగకార్లు కాపు కాసి పట్టుకోటానికి వెళ్లారు.

"ఎప్పుడొస్తారు..."

"మూడ్రోజులకుగాని రారు. గోలెడంత తైమునీకు నాకు. అంతవరకు ఆవరించిన భయం-ఆవిరిల వెళ్లిపోయింది.

ఎవరో వస్తున్న అలికిడి అయింది.

చప్పున వంటవాడి ప్రక్కనే పడుకొని దుప్పటిపైకి లాక్కొంది.

"ఇదో వంటాయనా" మెల్లిగ పిల్చాడు వీరప్ప. బుర్ర రామకీర్తన పాడిస్తాడు. ఆ బాణాకర్రల కత్తి వుందని అంటారు.

రామి డొక్కలో ఓ పోటు పొడిచింది!

"ఎ....ఎవ్వరూ?"

"రాజు....హరిదాసు కొడుకు....ఏడీ? ఇటుపిలువు."

రామికి చెప్పినదే వీరప్పకి చెప్పాడు!

"ఆడ పడుకొంది ఎవ్వరూ?"

రామి ఊపిరి బిగపెట్టింది.

"ఆ....డ మనిషి."

"ఛూ" అంటూ వచ్చినంత త్వరగా వెళ్ళిపోయాడు. ఆ రాజును ఆకర్షణనుండి తప్పించాలంటే దూరంగ తీసుకుని పోవాలని తలచి అప్పటికప్పుడు కాంపుకు తరలించుకుపోయాడు. ఎంతో బరువు దిగిపోయినట్లు రాజు, జీపు వెనుక ప్యూన్ ప్రక్కలో కూర్చున్నాడు.

రామి ఇంటికి తిరిగిపోతూ—ఎందుకయినా మంచిది. అమ్మాయి గారి చెవిలో ఓ మాట చెప్పిపోతే మంచిదని తోటవైపుకు వెళ్లింది. చీకట్లో చాకచక్యంతో సంచరించే జంతువులా పోతూ అలికిడి కాగా ఆగిపోయింది! బావి దగ్గరకు అమ్మాయిగారు వచ్చిందేమోనని ఆ వైపుకు పోతూ. "నాన్నా!" ఉలికిపాటుతో పిలిచిన పిలుపు, ఆ వెంటనే బావిలో దబ్బుమని పడిన చప్పుడు విని అక్కడికక్కడే నేలకు కరుచుకుపోయింది రామి!

"ఎంత పని చేశారు అయ్యగారు" వేదనాభరితమైన వీరప్ప గొంతు వినింది.

బావిలోనుంచి వచ్చే గుడగుడమన్న శబ్దం ఆగిపోయాక అతి మెల్లిగ తూలుతూ వెళ్ళిపోయారు ప్రెసిడెంటుగారు!

దారుణంగ కన్నతండ్రి చేతిలో చచ్చిపోయింది వరలక్ష్మి.

ఎంతగ తెగిస్తేనో ఇంట్లోంచి పారిపో చూస్తుంది స్త్రీ. తన కడుపున చెడ పుట్టింది తనకంటె తక్కువైనవాడు కథలు చెప్పేవాడి కొడుకుని-కోరి-తెగించి ఇంటిపరువు మర్యాద మంటగలిపింది. అది బ్రతికి వున్నన్నాళ్ళు యేడ్చేకంటె చచ్చిందన్న తృప్తేతృప్తిగ వుంది ప్రెసిడెంటుగారికి.

వరలక్ష్మిని దహనానికి తీసుకుపోతూంటే "రాజుగాడ్ని నరికి పోగులుపెట్టనా" అన్నాడు వీరప్ప. వద్దన్నట్లు తలూపాడు.

అంతమంది ఇల్లుకాల్చితే అతని కడుపు కాల్చాడు భగవంతుడు అని చెప్పుకున్నారు.

అతని కడుపుకు అతనే చిచ్చు పెట్టుకున్నాడని కర్మసాక్షి చూడకపోయినా చూపిన మర్త్యులున్నారు.

"అమ్మాయిగారు హత్య చేయబడిందని రామిద్వార విన్న రాజు హృదయం చిట్లిపోయింది.

"అమ్మాయిగారు చనిపోయాక నాకు బ్రతికే హక్కు లేదు సార్" చివరిసారి ఇంద్రసేన్‌కి చీటి వ్రాశాడు రాజు.

ఆ తర్వాత పచ్చని గిరులపై సౌమ్యంగ వెలిగే సూర్యుడు. ఇంద్రసేన్‌కి ఆహ్లాదం కూర్చలేక పోయాడు.

★★★